**పత్రికా ప్రకటన** **తేది.24.02.2018.**

## భార్యను హత్య చేసి రోడ్డు ప్రమాదం చనిపోయినట్లు చిత్రీకరించిన భర్త అరెస్ట్

విజయవాడ పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి గౌరీశంకర్ నగర్‌లో నివాసం వుంటున్న భార్య భర్తలు తన భార్య ది.5.02.2018వ తేది ఉదయం 6 గంటలకు పాల ప్యాకెట్‌లకు వెళ్ళి రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు చెప్పి దహన కార్యక్రమాలు చేసిన అసలు నిందితుడు అయిన భర్తను పెనమలూరు పోలీసువారు ది.23.02.2018వ తేది అరెస్ట్ చేయడం జరిగింది.

విచారణలో...విజయనగరం జిల్లా, సీతానగరం మండలం, రంగంపేట గ్రామనికి చెందిన బొంగు రవి అను అతనికి సుమారు 8 సంవత్సరాల క్రితం తన ఊరి దగ్గర పిరిడి గ్రామస్తురాలు సత్యవతితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహం అనంతరం వీరు విజయవాడ వచ్చి రవి ముత్తూట్ ఫైనాన్స్‌లో పని చేసి మాని వేసి ప్రస్తుతం విజయవాడ పశువుల హాస్పిటల్ దగ్గర గల కార్వే ఫైనాన్స్ నందు బ్రాంచి మేనేజరుగా పని చేస్తున్నాడు వీరిద్దరికి 4 సం॥ల ఒక బాబు కలడు. వీరు 2016వ సం॥లో తెలిసనవారి దగ్గర అప్పులు చేసి మరియు బ్యాంక్ ద్వారా కొంత లోను తీసుకుని కానూరు గ్రామం, గౌరీశంకర్ నగర్‌లో గ్రూపు హౌస్‌లో ఒక ఫ్లాట్ కొనుగోలు చేసి ప్రస్తుతం దానిలో నివాసం ఉంటున్నారు. ప్రతిరోజు తన భార్య అయిన సత్యవతి చేసిన అప్పులు ఎలా తీరుస్తావు అని ప్రతి రోజు గొడవ పడుచుండగా ది.04.02.2018వ తేది రాత్రి 11 గంటల సమయంలో తన భార్య అయిన సత్యవతి బాకీల గురించి అడిగి గొడవ పడినది. మరుసటి రోజు ది.05.02.2018వ తేది ఉదయం 6 గంటలకు నిద్ర లెవటంతోనే మరల అప్పులు గురించి నిలదీసి అడిగినది. దానితో రవి కోపంతో ఆమెను చేతులతో కొట్టినాడు. ఆమె వంట గదిలో ఉండగా రవి చేతులతో కొట్టి బలంగా నెట్టగా ఆమె వెళ్ళి వంట గదిలో ఉన్న షింక్‌కు తల గ్రానైట్ రాయికి బలంగా తగలడం వలన సత్యవతి చనిపోవడం జరిగింది. అంతట రవి చనిపోయిన తన భార్యను తీసుకుని వెళ్ళి బెడ్‌పై పడుకోబెట్టి తన బంధువులకు చుట్టు ప్రక్కల వారికి ఫోన్ చేసి తన భార్య పాల ప్యాకెట్ తీసుకుని రావడానికి రోడ్డు మీదకు వెళ్ళగా ఏదో గుర్తు తెలియని వాహనం గుద్ది వెళ్ళిపోయినది అని తన భార్య ఇంటికి రాకపోయే సరికి వెళ్ళి చూసి ఇంటికి తీసుకునిరాగ చనిపోయినది అని కట్టుకథ చెప్పినాడు. వంట గదిలో కారిన రక్తపు మరకలను సాక్ష్యం లేకుండా నీళ్ళతో కడిగేసినాడు.

అంతట తన భార్యతరుపు బంధువులకు కూడా పైవిదంగా చెప్పి శవాన్ని దహనం చేసాడు. తన బావమరిదికి, వధినకు యాక్సిడెంట్ అవ్వగా చనిపోయినది అని పోలీసులకు తెలియపరిచానని నమ్మించినాడు. తరువాత మృతురాలి అక్క భూలక్ష్మికి అనుమానం వచ్చి గౌరిశంకర్ నగర్‌కు వెళ్ళి చుట్టు ప్రక్కల వారిని విచారించి అనుమానంపై పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పెనమలూరు పోలీసు వారు అనుమానాస్పద మృతి కేసు క్రింద నమోదు చేసి దర్యాపు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా ది.23.02.2018వ తేదిన నిందితుడు కానూరు గ్రామ వి.ఆర్.ఓ గారి ఎదుట లొంగిపోయి నేరం ఒప్పుకొగా తదుపరి దర్యాప్తు నిమిత్తం పెనమలూరు ఇనెస్పెక్టర్ గారికి అప్పగించడమైనది. పోలీసువారి దర్యప్తులో నిందితుడు పైవిదంగా హత్య చేసినట్టు ఒప్పుకున్నందున నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

-- xx --